క్లుప్తంగా

నేడు నాదెండ్లలో జగనన్న సురక్ష

నాదెండ్ల: మండల కేంద్రంలోని 2వ సచివాలయం పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ అల్లడి రవికుమార్ చెప్పారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ జరిగే కార్యక్రమంలో లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువపత్రాలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్ర మా నికి మండల స్థాయి అధికారులుతో పాటూ ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు హాజరౌతున్నట్లు తెలిపారు.

వినుకొండలో తూగో వాసి మృతి

వినుకొండ టౌన్: రైల్వే డబ్లింగ్ పనుల నిమిత్తం వచ్చిన వలస కూలీ మృతి చెందిన సంఘటన వినుకొండ రైల్వే స్టేషన్ సమీపాన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు కథనం ప్రకారం తూర్పు గోదావరి జిల్లా తుని మండలం కొత్తూరు గ్రామానికి చెందిన దిడ్డి శంకర్ (40) ట్రాక్ పనుల నిమిత్తం వచ్చాడు. అయితే కాలకృత్యాలు తీర్చుకునే నిమిత్తం, రైల్వే ప్లాట్‌ఫాం చివరకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు రైలు పట్టాలపై పడి తలకు గాయమై స్పృహ కోల్పోయాడు. అదే సమయంలో అటు వైపు వస్తున్న గూడ్స్ రైలు శంకర్ పై నుంచి వెళ్లడంతో తల, మొండెం వేరై అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారాన్ని మృతుడి కుటుంబానికి తెలియచేశామని పోలీసులు వెల్లడించారు.

పరిశుభ్రత పాటించాలి

చిలకలూరిపేటటౌన్: చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడటం ద్వారా వ్యాధులు దరిచేరవని రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షుడు కె.వెంకట్రావు చెప్పారు. గురువారం పట్టణంలోని బీఆర్‌ఐజీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆహారం తీసుకొనే ముందు సబ్బుతో చేతులను శుభ్రం చే సుకోవాలని సూచించారు. తద్వారా అనేక రకాలై న వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. ప్రతినెలా క్లబ్ ఆధ్వర్యంలో చేతుల పరిశుభ్రత అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్లబ్ కార్యదర్శి ఆళ్ల వేమన రెడ్డి, రోటరీ డైరెక్టర్ పోట్రు పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

వేతన సవరణ కోసం..

నరసరావుపేట: ఏపీ విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయ ఆవరణలో గురువారం ఉద్యోగులు అందరూ భోజ విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జేఏసీ నాయకులు వై.ఏడుకొండలు, ఆర్.బంగారయ్య మాట్లాడు తూ విద్యుత్ ఉద్యోగులకు సంబంధించిన వేతన సవరణ అంశం ఏప్రిల్ 2022 నుంచి పెండింగ్‌లో ఉందని, విద్యుత్ యాజమాన్యం పలు దఫాలుగా జేఏసీతో చర్చలు నిర్వహించినా సవరణ అంశం సఫలీకృతం కాలేదన్నారు. అందుకే విద్యుత్ శాఖలో పని చేసే అధికారులు, ఉద్యోగు లు ఒక్కొక్కటిగా యాజమాన్యానికి నోటీసు ఇచ్చి న దరిమిలా ఈ రోజు, రేపు భోజన విరామం సమయంలో తమ నిరసన తెలియ చేస్తున్నామన్నారు. నిరసన కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ టౌన్ కార్యాల యం, అసిస్టెంట్ ఇంజినీర్ కార్యాలయం వన్- టూ, రూరల్ కార్యాలయం, ఈఆర్వో కార్యాలయం సిబ్బంది ప్రదర్శనలో పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

నరసరావుపేట రూరల్: ఇస్సప్పాలెంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం పునర్నిర్మాణానికి పట్టణానికి చెందిన యన్నం శ్రీనివాసరెడ్డి, నిర్మల దంపతులు రూ. 1,00, 116లు విరాళంగా అందజేశారు. ఆలయంలోని కార్యాలయంలో గురువారం ఈఓ టి.సుధాకరరెడ్డిని కలిసి విరాళం చెక్‌ను దాతలు శ్రీనివాసరెడ్డి దంపతులు అందించారు. భక్తులు ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు అందించాలని ఈఓ సుధాకరరెడ్డి కోరారు.

బహిరంగ వేలం

వినుకొండ (నూజెండ్ల): నర్సరావుపేట రోడ్డులో మున్సిపల్ ఖాళీస్థలంలో 246 షాపులు గుడ్‌విల్ పద్ధతిలో బహిరంగ వేలాన్ని అధికారులు గురువారం నిర్వహించారు. స్పెషలాఫీసరు శ్రీరాములు, మున్సిపల్ కమిషనర్ వెంకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలంలో 9 బ్లాకులలోని బ్లాక్ నెంబరు 7,8,9లలోని 1వ నెంబరు షాపులు మూడుతోపాటు అదే బ్లాకులోని షాపునెంబరు 22, 32, 22, షాపులను వేలంలో పాటదారులు దక్కించుకున్నట్లు తొలిరోజున 84 లక్షలు ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. మిగిలి షాపులకు ఆగస్టు నెల 10వ తేదీన మళ్లీ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బేతం గాబ్రియేలు కౌన్సిలర్లు షకీలా దస్తగిరి, పాపసాని బ్రహ్మయ్య, గర్రె శ్రీనివాసరావులతోపాటు అధికారులు పాల్గొన్నారు.

ఈక్రాప్ నమోదు చేయాలి

నాదెండ్ల: ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగయిన పంట నమోదు కార్యక్రమం జాయింటు అజమాయిషీతో నిర్వహించాలని తహసీల్దార్ ఏవీ రమణ చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ వీఆర్వోలు, వ్యవసాయ సహాయకులు, సర్వేయర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులు, గ్రామ సర్వేయర్లు ముగ్గురు సహకారంతో ఈక్రాప్ నమోదును విజయవంతం చేయాలన్నారు. వ్యవసాయాధికారి హరిప్రసాద్ మాట్లాడుతూ, ఈ ఏడాది పంట నమోదు ప్రక్రియలో సర్వే నెంబర్ల ఆధారిత జియోట్యాగ్ ద్వారా పంట నమోదు చేయాలని చెప్పారు. దీనివలన ఖచ్చితమైన పంట నమోదు జరుగుతుందని, పంట నమోదు చేసుకున్న రైతులు వారి యొక్క ఉత్పత్తులు విక్రయించినపుడు ఉచిత పంటల బీమా, పెట్టుబడి రాయితీలు అందుతాయన్నారు. సీసీఆర్‌సీ కార్డులను అర్హులైన కౌలు రైతులందరికీ అందించాలని, ఇంకా కావలసిన రైతులు ఆర్‌ఐ షేక్ రమీజాను లేదా వీఆర్వోలను సంప్రదించా లని కోరారు.

జగనన్న సురక్షతో ఇంటింటా ఆనందం

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



రేషన్ కార్డు అందజేస్తున్న మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: జగనన్న సురక్షతో ఇంటింటా ఆనందం వెల్లివిరుస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని చెప్పారు. పట్టణంలోని గాంధీపేటలోని కుసుమహర నాథ మందిరంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి రజిని మాట్లాడుతూ ఇంతకు ముందు ఏ ప్రభుత్వం కూడా చేపట్టని గొప్ప కార్యక్రమం ఇదని తెలిపారు. అర్హత ఉండి సంక్షేమ పథకాల పరంగా ఇంకా ఎవరైనా అందని వారుంటే వారికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందించి అర్హులను చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కుల, ఆదాయ, జనన, మరణ, వివాహ, ఆధార్ కార్డుకు ఫోన్ నంబర్ అనుసంధానం, భూహక్కు పత్రాలు, పంట సాగు కార్డులు, కొత్త రేషన్ కార్డు, లేదా రేషన్‌కార్డు విభజన, కుటుంబ వివరాల్లో మార్పులు ఇలా 11 రకాల ధ్రువపత్రాలను రూపాయి ఫీజు లేకుండా అందించే మహత్తర కార్యక్రమం అని తెలిపారు. ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టడం ఒక్క ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు అందేలా చూడడం, సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి వారికి త్వరితగతిన పథకాలు అందేలా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. చిట్టచివరి లబ్ధిదారుడికి కూడా న్యాయం చేకూర్చాలన్న గొప్ప ఆశయంతో సీఎం వైఎస్ జగన్ ఈ బృహత్తర కార్యక్రమానికి నాందీ పలికారని, దేశంలోనే ఇలాంటి కార్యక్రమం ఏ రాష్ట్రంలోనూ అమలు కావడం లేదని చెప్పారు. ఇప్పటికే శాచురేషన్ పద్ధతిలో అర్హులందరికీ మంచి చేసిన జగనన్న ప్రభుత్వం మరింత మందిని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఈ కార్యక్రమం ద్వారా చేసిందని వివరించారు. దీని కోసం ఈ నెల ఒకటో తేదీ నుంచి క్యాంపులు నిర్వహించి ఎంతో



మతుకుమల్లిలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు

మందికి అవసరమైన అర్హతా సర్టిఫికెట్లు అందజేసినట్లు వివరించారు. సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడిందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.6 లక్షల మంది వలంటీర్లు, 1.5 లక్షల మంది గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని వివరించారు. ఇంతటి బృహత్తర కార్యక్రమం నిర్వహించిన జగనన్నకు రుణపడి ఉండాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు సయ్యద్ సిరాజ్, 15వ ఆర్థిక సంఘం సభ్యుడు వడితే కోట్యానాయక్, వైఎస్సార్ సీపీ నాయకులు వంశీ, భాగ్యలక్ష్మి, లంకా ఆదినారాయణ రెడ్డి, రాజశేఖర్, దినేష్, పూర్ణ, మణి, అనిల్ పాల్గొన్నారు.

మతుకుమల్లిలో...

శావల్యాపురం: నేటి వరకు అర్హత కలిగి యుండి సంక్షేమ పథకాలు అందనటు వంటి లబ్ధిదారుల అందరికీ ప్రభుత్వం సత్వరమే అందించేలా చర్యలు చేపట్టిందని తహసీల్దారు షేక్ జాన్‌సైదులు వెల్లడించారు. మండలంలోని మతుకుమల్లి గ్రామసచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో 875 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, సర్పంచ్ యలగాల బసవయ్య, సొసైటీ డైరెక్టరు మద్దికుంట ఏడుకొండలు, ఎంఈవో మద్దికుంట సాంబశివరావు, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఈవోపీఆర్‌డి పి.సుగుణ. పంచాయతీ కార్యదర్శి ముండ్రు మనోహర్, గ్రామ సచివాలయ ఉద్యోగులు,వలంటీర్లు పాల్గొన్నారు.

బొల్లాపల్లి మండలంలో..

బొల్లాపల్లి: మండలంలోని వడ్డెంగుంట, పేరూరు పాడు గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ వి. సుధాకర్‌శర్మ, ఇన్‌చార్జి ఎంపిడిఓ షేక్ జిలానీబాషాలు బృందాలు ఆయా సచివాలయాల పరిధిలోని సురక్షలో పాల్గొన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో పేరూరుపాడు 445, వడ్డెంగుంట 438 లబ్ధిదారులకు ఉచిత సేవలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లు సచివాలయాల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సురక్షలో ఉచిత సేవలు అందాయన్నారు. నెలరోజులు పాటు ఈ సేవలు నిర్వహించామని తెలిపారు. వీటితో పాటు వడ్డెంగుంట సచివాలయంలో రీసర్వే పనులు జరుగుతున్నాయన్నారు. ఫేజ్ 2లో భాగంగా లబ్ధిదారులకు జగనన్న కాలనీ సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు పీఎం ఆవాస యోజనలో లబ్ధిదారులకు గృహనిర్మాణ పథకం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఒంగోలు సుబ్బారావు, ఎంపీటీసీ శాసనాల వెంకటరాములు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ సహకారం అభినందనీయం

శావల్యాపురం: స్వయం సంఘాల మహిళా సభ్యుల అభ్యున్నతికి ప్రభుత్వ సహకారం అభినందనీయమని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు మేనేజరు ఇలింద్రపర్తి విశ్వనాథ్ అన్నారు. గురువారం మండలంలోని మతుకుమల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక మహిళా సభ్యులకు రుణాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్వయం సంఘాల్లోని మహిళా సభ్యులకు రూ. 12 కోట్లు, వ్యవసాయ అనుబంధ రుణాలను రైతులకు రూ.25 కోట్లు రైతులకు ఇప్పటి వరకు మంజూరు చేశామన్నారు. రుణాలను సకాలంలో చెల్లించటం ద్వారా ప్రభుత్వ పరంగా వడ్డీ రాయితీతో పాటు బ్యాంకు పురోగతికి ఖాతాదారులు పాటుపడాలన్నారు. రుణాలు సద్వినియోగం చేసుకుని మంచి ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. జగనన్న తోడు పథకంలో భాగంగా 148 మంది లబ్ధిదారులకు అర్హత పొందారని వీరందరూ త్వరలో బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తామన్నారు. అనంతరం 90 మంది సభ్యులకు రూ.ఒక కోటి 80 లక్షలు రుణాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ యలగాల బసవయ్య, తహసీల్దారు షేక్ జాన్ సైదులు, ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, బ్యాంకు సహాయ మేనేజరు గుబ్బల సుధీర్, ఏపీయం జి.వాసుబాబు, సీసీలు గొట్టం రమాదేవి, ఖాజావలీ, వీవోఎలు నాగమల్లేశ్వరీ, సాయి కృష్ణ, హనుమాయమ్మ, మహిళా సభ్యులకు రుణాలను అందజేశారు.

కౌలుదారు కార్డు పొందా



గత 15 ఏళ్లుగా మూడెకరాల పొలం కౌలుకు తీసుకొని సాగుచేస్తున్నాను. ఇప్పటి వరకు కౌలు రైతులకు అందేకార్డు పొందలేక పోయాను. ఇటీవల జగనన్న సురక్షలో వాలంటీర్లు ఇంటి వద్దకు వచ్చి కౌలు రైతు కార్డు దరఖాస్తు అందుకున్నారు. ఈ పథకంలో నాకు కౌలుదారు కార్డు పొందాను. దీంతో రైతు భరోసాతో పాటు పండించిన పంట విక్రయం, నష్ట పరిహారం వంటివి అందే అవకాశం ఈ ఏడాది లభించింది.

–బొరిగొర్ల ఏడుకొండలు,
రైతు, వడ్డెంగుంట

అబ్దుల్ కలాం సేవలు అజరామరం

ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: భారతరత్న, ప్రముఖ శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశానికి నిబద్ధతతో నిస్వార్థంగా విశేష సేవలందించిన మహనీయుడని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. కలాం ఎనిమిదవ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం పల్నాడు రోడ్డులోని ఆయన విగ్రహానికి మైనార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. తమిళనాడులో ఓ సామాన్య కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకొని తెలివితేటలతో రాజకీయంగాను, ఆర్థిక వెనుదన్ను లేకుండానే దేశంలోని అత్యున్నత రాష్ట్రపతి పదవిని అధిరోహించిన గొప్ప వ్యక్తి అన్నారు. దేశ రక్షణ రంగానికి కావల్సిన మిస్సైల్ అభివృద్ధితో పాటు హృద్రోగులకు కావల్సిన స్టంట్లను అతి తక్కువ ధరలకే అందుబాటులోకి తీసుకొచ్చిన శాస్త్రవేత్త అబ్దుల్ కలాం అన్నారు. రాష్ట్రపతిగా కేవలం రెండు సూట్ కేసులతో పదవిని చేపట్టి ఎటువంటి గొప్పలకు పోకుండా తిరిగి పదవీ విరమణ వేళ అవే సూట్ కేసులతో వెళ్లిన వ్యక్తిగా కొనియాడారు. ఆయనను స్మరించుకోవటం ఒక అదృష్టంగా భావిస్తూ ఆయన విగ్రహాన్ని నరసరావుపేట పట్టణంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషాబేగం ఖాజావలి, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్.ఎ.హనీఫ్, మాదిగ కో ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్లు పాలపర్తి వెంకటేశ్వర్లు, కందుల ఎజ్రా, వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ జిల్లా సభ్యులు వేముల శివ, నియోజకవర్గ మైనార్టీసెల్ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ బాషా, మాజీ కౌన్సిలర్ కారుమంచి మీరావలి, వరవకట్ట కాలేషావలి, బుజ్జి, గిరిజన, నాయకులు పాదిలే ఖాజా, షేక్ మాబు, నాగూల్‌మీరా, అంజిబాబు, తిప్పరయ్య, సర్దార్, మైలే రిమార్కు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే భారతరత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు

రూరల్ పరిధిలో....

నరసరావుపేట రూరల్: మండలంలోని ఎస్‌ఆర్‌కేటీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 8వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు గురులింగం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, ఎస్.వి.అప్పారావు, ఫాతిమా రాణి, అపర్ణ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ హాలులో...

నరసరావుపేట: మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకుని గురువారం బార్ అసోసియేషన్ హాలులో ఆయన చిత్రపటానికి అధ్యక్షులు మేదరమెట్ల నాగేశ్వరరావు, కార్యదర్శి అబ్బూరి ఏడుకొండలు, పలువురు న్యాయవాదులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఒక శాస్త్రవేత్తగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు బొడ్డుచర్ల అనిల్‌కుమార్, ముక్కడాల సుబ్బారావు, పిడుగు రవిశంకర్, బి.సలీమ్, నాగయ్య పాల్గొన్నారు.

బొప్పూడిలో...

చిలకలూరిపేట టౌన్: భారత అంతరిక్ష పరిశోధనా రంగంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారని బొప్పూడి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం బొప్పూడి వెంకటేశ్వర్లు చెప్పారు. గురువారం మండలంలోని బొప్పూడి గ్రామంలో లాలుదాదాసాహెబ్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యమైన జీవితం గడుపుతూ దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతిగా ఎంపికయ్యారని తెలిపారు. భారత ప్రభుత్వం ఆయన చేసిన సేవలకు గాను భారతరత్న, పద్మభూషణ్, పద్మవిభూషణ్‌లతో సత్కరించిందని వివరించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక డివిజన్ అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, సిద్ధాంతి కరిముల్లా పాల్గొన్నారు.

భరతజాతి ముద్దుబిడ్డ అబ్దుల్ కలాం



డాక్టర్ కలాం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

చిలకలూరిపేట: రక్షణ రంగంలో భారతదేశాన్ని అగ్రదేశాల సరసన నిలిపిన భరతజాతి ముద్దుబిడ్డ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం అని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని గురువారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం స్వయంకృషితో అత్యున్నత పురస్కారాలతో పాటు పదవులు అలంకరించారని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, నాయకులు సయ్యద్ సిరాజ్, బండారు జయకుమార్, షేక్ బాజి, జానీ, సాపా సైదావలి,కౌన్సిలర్ కరిముల్లా తదితరులు ఉన్నారు.

చెప్పిన మాట-ఇచ్చిన హామీ నెరవేర్చాం

- మంత్రి విడదల రజిని
- జంగాలపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం



జంగాలపల్లెలో ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

నాదెండ్ల: ఎన్నికల సమయంలో చెప్పిన ప్రతి మాట, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి అభివృద్ధి, సంక్షేమాన్ని దరిచేర్చి సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు తమ కుటుంబ సభ్యుడిగా ఆదరిస్తున్నారని మంత్రి విడదల రజిని చెప్పారు. మండలంలోని జంగాలపల్లె గ్రామంలో గురువారం రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అమలౌతున్న తీరును ప్రజలతో మమేకమై తెలుసుకున్నారు. గడప గడపకు వెళ్లి ప్రజలను కలిసి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కార్యక్రమాన్ని సాగించారు.

రూ.1.41 కోట్ల పనులు ప్రారంభం

రూ.1.41 కోట్లతో నిర్మించిన పలు అభివృద్ధి పథకాలను శిలాఫలకాల ఆవిష్కరణతో ప్రారంభించారు. గ్రామ సచివాలయం నుంచి వాగు వరకూ రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, బీసీ కాలనీ నుంచి వేణుగోపాలస్వామి వరకూ రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, ఎస్సీ కాలనీలో చర్చికి ప్రహరీకు రూ.5 లక్షలు, ఎస్సీ కాలనీ నుంచి డంపింగ్ యార్డు వరకూ సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలు, శ్మశాన వాటిక ప్రహరీకు రూ.5 లక్షలు, మైక్రో ఫిల్టర్ 0.3 ఎంఎల్‌డి కెపాసిటీ మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటుకు రూ.5 లక్షలు, డంపింగ్ యార్డులో రూ.6 లక్షలతో నిర్మించిన షెడ్డు నిర్మాణం తదితర పనులు ప్రారంభించారు.

కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల సీతారామిరెడ్డి, ఎంపీపీ తలతోటి రాణి, మాజీ సర్పంచ్‌లు తిరుమలరెడ్డి లూర్దురెడ్డి, జరుగుమల్లి ఏసురత్నం, నాయకులు మద్దూరి కోటిరెడ్డి, గాదె స్లీవారెడ్డి, చేరెడ్డి వెంకటరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మూసాఇస్లాం, జగనన్న సురక్ష మండల కన్వీనర్ అల్లడి రవికుమార్, ఎంపీటీసీ సీతామహాలక్ష్మి, గణపవరం సొసైటీ చైర్మన్ మంగు ఏడుకొండలు, సింగారెడ్డి కోటిరెడ్డి, జెట్టి శివ లక్ష్మీనారాయణ, టి.ఆంతోనిరెడ్డి, గోరంట్ల భాస్కరరావు, కాటం లక్ష్మయ్య, పోతురాజు మురళి, దాట్ల విక్రమరాజు, కె.రామకృష్ణయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూర్యతేజ, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ పాల్గొన్నారు.

అందరికీ విద్య లక్ష్యంతో నూతన విద్యావిధానం

జవహర్ నవోదయ ప్రిన్సిపల్ నరసింహా రావు



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ నరసింహారావు, ఉపాధ్యాయులు

నాదెండ్ల: కేంద్ర ప్రభుత్వం అందరికీ విద్య అన్న లక్ష్యంతో 2020లో జాతీయ విద్యా విధానం తీసుకొచ్చిందని మద్దిరాల జవహర్ నవోదయ ప్రిన్సిపల్ నరసింహా రావు చెప్పారు. గణపవరం కేంద్రీయ విద్యాలయంలో (ఇర్లపాడు) గురువారం నూతన విద్యా విధానం ప్రవేశపెట్టి మూడేళ్లైన సందర్భాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడిఈడు పిల్లలు అందరూ తప్పకుండా పాఠశాలలకు హాజరై విద్యావంతులయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. మాతృభాషలో నాణ్యమైన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టడంతో ఎంతో మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరిందన్నారు. ప్రపంచ దేశాల్లో పోటీని ఎదుర్కొనేలా భారతదేశ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు నూతన విద్యా విధానం ఉపకరిస్తుందన్నారు. కేంద్రీయ విద్యాలయంలో ఎన్‌ఈపీ 2020 అమలు ఉద్దేశం బాలవాటిక అమలు, వాటి వివరణ, విద్యా ప్రదేశ్ ఎఫ్‌ఎల్‌ఎన్, విద్యా నిపుణ్ వంటి కార్యక్రమాలపై కేంద్రియ విద్యాలయంలో అమలు, విద్యాంజలి వంటి పోర్టల్‌కు అధ్యాపకుల సహకారం, నిపుణ్ భారత్ వంటి కార్యక్రమాలపై ప్రసంగించారు.

అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సునీతసింగ్, అధ్యాపకులు అవినాష్, రామకిషన్, దివ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

రేమిడిచర్లలో భూముల పరిశీలన



రేమిడిచర్ల గ్రామంలో భూములను సందర్శించి రికార్డును పరిశీలిస్తున్న ఆర్డీవో

బొల్లాపల్లి: మండలంలోని రేమిడిచర్ల గ్రామ పరిధిలోని భూములను నరసరావుపేట ఆర్డీవో ఎం. శేషిరెడ్డి గురువారం పరిశీలించారు. వివాదాస్పద భూములను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ వి. సుధాకర్ శర్మ, మండల సర్వేయర్ జి.శ్రీనివాసరావులను భూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేగ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీలు తమ భూములు దురాక్రమణకు గురయ్యాయని కొంత మందికి భూములను కౌలుకు ఇస్తే వాటిపై అజమాయిషీ చెలాయిస్తూ, పట్టాదారు పాస్ పుస్తకాలు సృష్టించుకుని భూములు ఆక్రమించుకున్నారని గతంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాలతో భూములను పరిశీలించేందుకు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు. దళారులను నమ్మవద్దని రైతులకు సూచించారు. భూ సమస్యపై నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

గుర్తింపు కార్డులతో వెళ్లండి

యడ్లపాడు: ఓటర్ల జాబితా పరిశీలనకు ఇంటింటికీ వెళ్లే బూత్‌లెవల్ అధికారులు (బీఎల్‌ఓ) విధిగా యూనిఫాం, ఐడీకార్డులు ధరించి వలంటీర్ల జోక్యం లేకుండా పరిశీలన చేయాలని తహసీల్దార్ ఎస్.నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఎన్నికల జాబితా రూపకల్పన విషయాలపై గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి వసంతబాబు ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియను ఈనెల 21 నుంచి మండలంలో ప్రారంభించామన్నారు. సర్వే నిర్వహించే సమయంలో వివిధ పార్టీలు అందజేసిన ఆయా పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను వెంట పెట్టుకుని వారి సమక్షంలో పరిశీలన చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు.

నేడు శివలీల విలాపం ప్రవచనం

నరసరావుపేట రూరల్: ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 28వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు బ్రహ్మానంద సరస్వతిచే శివలీల విలాపం ప్రవచన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈఓ గొలమూరి శ్రీనివాసరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రవచన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మణిపూర్ మారణకాండను నియంత్రించాలి

చిలకలూరిపేట: మణిపూర్ మారణకాండను అడ్డుకొనేందుకు కేంద్రప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని, అక్కడ శాంతి నెలకొల్పేందుకు కృషి చేయాలని అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ సభ్యులు కోరారు. క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మండలంలోని కుక్కపల్లివారిపాలెం గ్రామంలో మణిపూర్ అల్లర్లను నిరసిస్తూ గురువారం శాంతి ర్యాలీ నిర్వహించారు. సమాజం సిగ్గుతో తలవంచుకొనేలా మణిపూర్ మారణకాండ కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిల్ పల్నాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షురాలు రెవరెండ్ ఎంపీఎల్ పావని, చేబ్రోలు మాణిక్యాలరావు, బి.సుబ్బారావు, ఎస్.అబ్రహం, పి.తిమోతి, ఎం.మోషే పాల్గొన్నారు.

2.54 లక్షల కుటుంబాలకు లబ్ధి

నాదెండ్ల: కిసాన్ సమృద్ధి కేంద్రాల ద్వారా రైతులకు కావలసిన వ్యవసాయ అవసరాలు అందుబాటులో ఉంచుతున్నట్లు పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఇంగిరాల మురళి చెప్పారు. మండలంలోని తూబాడు సొసైటీ కార్యాలయంలో గురువారం ప్రధాని మోడీ రాజస్థాన్ రాష్ట్రంలో కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని ప్రారంభించటంతో, ఆ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్నాలుగో విడత కిసాన్ సమృద్ధి నిధులు రైతులకు జమ చేసినట్లు చెప్పారు. ఈ పథకం అందాలంటే రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించాలన్నారు. 14వ విడత పీఎం కిసాన్ నిధులు 2.54 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరినట్లు చెప్పారు. దీంతో రూ.50.8 కోట్ల లబ్ధి వారికి జమ చేసినట్లు తెలిపారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న న్యాయమూర్తి ఆశీర్వాదం పాల్

నరసరావుపేట టౌన్: విద్యార్థి దశనుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. ఆశీర్వాదం పాల్ అన్నారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అంశానికి సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులను వివరించారు. ఎటువంటి లైగింక వేధింపులు ఎదురైనా వాటి నుంచి రక్షణ పొందడానికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన దిశ చట్టం గురించి వివరించారు. కార్యక్రమంలో న్యాయవాద సిబ్బంది, ప్యానల్ న్యాయవాదులు పాల్గొన్నారు.